మాదకద్రవ్యాల వినియోగం నేరం


గుడ్లవల్లేరులో విద్యార్థుల ర్యాలీలో పాల్గొన్న పోలీసులు


ఏఎన్ఆర్ కళాశాల విద్యార్థుల ర్యాలీలో పాల్గొన్న సీఐ పెద్దిరాజు



పామర్రులో నిర్వహించిన అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

కైకలూరు: మాదకద్రవ్యాల వినియోగాన్ని నేరంగా పరిగణిస్తున్నామని సీనియర్ సివిల్ జడ్జి షణ్ముఖరావు అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో కైకలూరు విద్యాంజలి డిగ్రీ కళాశాల విద్యార్థులకు న్యాయవిజ్ఞాన సదస్సును సోమవారం నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ యువతీయువకులు మాదకద్రవ్యాలకు లోనవుతున్నారనే విషయాన్ని ముందుగానే పసిగట్టాలన్నారు. వాటి వాడకం వల్ల కలిగే నష్టాలను వివరించాలన్నారు. కైకలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంవీవీ సత్యనారాయణ జనరల్ సెక్రటరీ బి.లక్ష్మణరావు, ప్యానల్ అడ్వకేట్ పి.పవన్‌కాంత్, విద్యాంజలి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ జమీల్ అహ్మద్ పాల్గొన్నారు.

యువత క్రమశిక్షణతో నడవాలి..

పామర్రు:యువత క్రమశిక్షణతో ఉంటూ మంచి మార్గంలో పయనించాలని, అప్పుడే మీ జీవిత లక్ష్యాలను చేరుకుంటారని పామర్రు ఎస్ఐ ప్రవీణ్ కుమార్‌రెడ్డి అన్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్ విద్యార్థులతో యాంటీ డ్రగ్స్ డే సందర్భంగా అవగాహన ర్యాలీ కార్యక్రమం సోమవారం గ్రామంలో నిర్వహించారు. ర్యాలీ స్థానిక హైస్కూల్ వద్ద నుంచి నాలుగురోడ్ల కూడలి వరకు తదుపరి గ్రామంలోని పురవీధుల వెంబడి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మద్యం, జూదం, ఇసుక, సారాయి, గంజాయి, గుట్కా ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి ఫిర్యాదు చేసేందుకు ఎస్ఈబీ టోల్ ఫ్రీ నంబర్ 14500కు కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో పామర్రు పోలీసు సిబ్బంది, హైస్కూల్ పీడీలు జి. మురళీ, ఎం. రవికిశోర్ పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజం స్థాపించాలి..

గుడ్లవల్లేరు: డ్రగ్స్ రహిత సమాజాన్ని స్థాపించాలని ఎస్ఐ వి.ఏసేబు అన్నారు. సోమవారం గుడ్లవల్లేరులో విద్యార్థులు, ఆటో వర్కర్లు సంయుక్తంగా డ్రగ్స్‌ను వ్యతిరేకిస్తూ ర్యాలీని చేపట్టారు. మాదకద్రవ్యాలు తీసుకోవటం వల్ల యువతకు కలిగే నష్టాలను ఎస్ఐ వివరించారు. డ్రగ్స్ జోలికి వెళ్లి పట్టుబడితే చేపట్టే చర్యలను విశదీకరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఆటో వర్కర్లు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నివారణకు ప్రత్యేక చర్యలు

గుడివాడరూరల్: మాదక ద్రవ్యాల నివారణపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోందని ఎన్‌ఫోర్స్‌మెంట్ స్పెషల్ బ్యూరో సీఐ పెద్దిరాజు అన్నారు. స్థానిక ఏఎన్ఆర్ కళాశాలలో మత్తు పదార్థాల నివారణపై అవగాహన సదస్సును సీఐ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలు ఆరోగ్యానికి హానికరమన్నారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాల బారిన పడి ఆరోగ్యాన్ని పాడుచేసుకుంటున్నారన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండటం వలన ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు కుటుంబ వ్యవస్థను పరిరక్షించుకోవచ్చునన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి డాక్టర్ కృష్ణదొర, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శివనాథ్, ఏఎన్ఆర్ కళాశాల పాలకవర్గ కోశాధికారి కేవీస్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిస కాకూడదు

పమిడిముక్కల: మత్తు పదార్థాలకు బానిస కాకూడదని, దూరంగా ఉండాలని ఎస్ఐ సత్యనారాయణ విద్యార్థులకు సూచించారు. తాడంకి హైస్కూల్‌లో సోమవారం మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన సదస్సులో ఎస్ఐ మాట్లాడారు. హెచ్ఎం రవికుమార్ పాల్గొన్నారు.

మత్తును చేద్దాం చిత్తు..

కైకలూరు: మాదక ద్రవ్యాల వినియోగం వల్ల యువతీయువకుల ఉజ్వల భవిష్యత్తు నాశనమవుతోందని, డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కై కలూరు పట్టణ సీఐ ఆకుల రఘు చెప్పారు. పట్టణ పోలీసు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్) సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. స్థానిక వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నుంచి సీతారామఫంక్షన్ హాలు వరకు డిగ్రీ, ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులు 300 మంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీతారామఫంక్షన్ హాలులో జరిగిన అవగాహన సమావేశంలో సీఐ ఆకుల రఘు మాట్లాడుతూ ఎవరైనా మాదక ద్రవ్యాలు వినియోగిస్తే 100, టోల్‌ఫ్రీ నంబర్ 14500కు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. సెబ్ సీఐ ఎస్.రాంబాబు, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రఘునాథరెడ్డి, జాతీయ సేవ పథకం కో-ఆర్డినేటర్ ఎస్‌డీవీ సత్యనారాయణ, సెబ్ ఎస్ఐ జైనులాబ్దీన్, ఏఎస్ఐలు తదితరులు హాజరయ్యారు.


మొవ్వలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు


విజ్ఞాన్ కాలేజీలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి షణ్ముఖరావు


కైకలూరులో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న పట్టణ సీఐ రఘు, సెబ్ సీఐ రాంబాబు


మాట్లాడుతున్న ఎస్ఐ సత్యనారాయణ

మత్తు పదార్థాలపై అవగాహన

మండవల్లి: డాన్ బోస్కో నవజీవన్ బాల భవన్ విజయవాడ, కై కలూరు కోఆర్డినేటర్ లీలావతి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. సర్పంచ్ మెండా ఝాన్సీ, సుధామ ఫౌండేషన్ మండవల్లి వ్యవస్థాపకుడు ప్రొఫెసర్ విజయ్‌కుమార్, ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ ఎల్ఎస్ భాస్కరరావు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. సమావేశానికి పీవీఎస్ ఎస్‌జీ ప్రసాద్ అధ్యక్షత వహించి ప్రసంగించారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్, జోత్స్న, వైస్ చైర్మన్ దీనమార్ పాల్గొన్నారు.


మండవల్లి హైస్కూల్‌లో మాట్లాడుతున్న సర్పంచ్ ఝాన్సీ తదితరులు

మత్తుతో భవిత చిత్తు..

మొవ్వ: యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కూచిపూడి ఎస్ఐ డి. సందీప్ విద్యార్థులకు సూచించారు. అంతర్జాతీయ మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రం మొవ్వ గ్రామంలోని క్షేత్రయ్య జూనియర్ కళాశాలలో కూచిపూడి పోలీస్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో మొవ్వ పురవీధుల్లో ర్యాలీని నిర్వహించారు. ఎస్ఈబీ ఎస్ఐ పి. హేమ సుస్మిత, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మత్తు అనర్థదాయకం



కై కలూరు: మత్తు పదార్థాలకు అందరూ దూరంగా ఉండాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. నీ తోడు మానసిక వికాస కేంద్రం, డాన్ బాస్కో నవజీవన్ బాలభవన్, విజయవాడ కో-ఆర్డినేటర్ టి.లీలావతి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నివాసం వద్ద పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పీఎం కిసాన్‌కు ఈ-కేవైసీ తప్పనిసరి

పామర్రు: పీఎం కిసాన్ పథకం ద్వారా లబ్ధి పొందే రైతులు తప్పని సరిగా ఈ-కేవైసీ చేయించుకోవాలని పామర్రు ఏడీఏ స్వర్ణలత సోమవారం తెలిపారు. స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి రైతూ ఆధార్, దానికి అనుంధానమైన ఫోన్ నంబరు, అలాగే ఓటీపీ ఆధారంగా ఈనెల 30వ తేదీ లోపు అథెంటికేషన్ చేసుకోవాలని సూచించారు. మీ సేవ లేదా కామన్ సర్వీస్ సెంటర్(సీఎస్‌సీ), రైతు భరోసా కేంద్రం అసిస్టెంట్లను, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లను సంప్రదించి వేలి ముద్రలతో ఈ-కేవైసీ చేయించుకోవాలన్నారు. లేదంటే డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.పీఎంకేఐఎస్ఏఎన్.జీవోవీ.ఐఎన్ అనే లింక్‌ను ఉపయోగించి ఫోన్లోనే ఈ-కేవైసీ చేసుకొనే వీలుందన్నారు.

పౌష్టికాహారం అందిస్తున్నాం



గుడివాడ టౌన్(నందివాడ): ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రుచికరమైన పౌష్టికాహారం అందిస్తున్నామని నందివాడ మండలం ఈఓపీఆర్డీ జి. శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఆయన గ్రామ సర్పంచ్ నత్తా మరియమ్మతో కలిసి ఇలపర్రు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనం అమలు తీరును పరిశీలించారు. మధ్యాహ్న భోజనం రుచికరంగా ఉందా లేదా అనే విషయాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆహారాన్ని ఆయన స్వయంగా రుచి చూశారు. ఇన్‌చార్జ్ హెచ్ఎం కె. కృష్ణకాంత్, గ్రామ ఉప సర్పంచ్ పెద్దిరాజు, కార్యదర్శి వినోద్‌కుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

లోయర్ పుల్లేరు కాలువ గట్టు పటిష్టం



పసుమర్రు(పామర్రు): మండల పరిధి పసుమర్రు గ్రామ శివారు గంగులవాని చెరువు వద్ద ఉన్న దిగువ పుల్లేరు కాల్వలో నీటి ప్రవాహం అధికంగా ఉంది. పుల్లేరు కాలువ గట్టు బలహీనంగా ఉండటంతో ప్రమాదం పొంచి ఉందని గ్రహించిన స్థానికులు, రైతులు ఈ విషయాన్ని పామర్రు శాసన సభ్యులు కైలే అనిల్‌కుమార్‌కు వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడి గట్టు పటిష్ట పర్చే చర్యలు చేపట్టారు. ఈమేరకు ఇరిగేషన్ ఏఈఈ నిర్మలా సరోజ గంగులవాని చెరువు వద్ద ఉన్న లోయర్ పుల్లేరు గట్టుని ఇసుక బస్తాలతో పటిష్ట పర్చారు. అంతే కాకుండా నీటి ప్రవాహాన్ని నియంత్రించారు.

కౌలు రైతుల కార్డులపై అవగాహన



మండవల్లి: మండలంలోని కానుకొల్లు గ్రామంలో ఏడీఏ జి.వెంకటమణి కౌలు రైతుల కార్డుల ప్రయోజనాలపై సోమవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కౌలు రైతు కార్డులు పంపిణీ చేశారు. సీసీఆర్‌సీ వల్ల పంట నమోదు చేయించుకోవచ్చున్నారు. క్రాప్ లోన్‌లు తీసుకోవచ్చని పేర్కొన్నారు. సబ్సిడీపై విత్తనాలు వస్తాయని, పంట నష్టపరిహారం అందుతుందని తెలియజేశారు. ఏఓ షేక్ జరీనా, రైతులు పాల్గొన్నారు.

15, 16 తేదీల్లో ఆటల పోటీలు



చిలకలపూడి(మచిలీపట్నం): ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జూలై 15, 16 తేదీల్లో పురుషుల వాలీబాల్, మహిళల త్రోబాల్ పోటీలు నిర్వహిస్తామని జాయింట్ కలెక్టర్ అపరాజితా సింగ్ తెలిపారు. ఇందుకు సంబంధించి పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. డీఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ జి.గీతాబాయి, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి దివాకర్, కేఆర్ఆర్‌సీ స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ శివనారాయణరెడ్డి, ఆర్డీవో ఐ.కిషోర్, జిల్లా క్రీడల చీఫ్ కోచ్ ఝాన్సీలక్ష్మి పాల్గొన్నారు.

జూదరులు అరెస్టు

వానపాముల(పెదపారుపూడి): మండలంలోని వానపాముల గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి జరుగుతున్న పేకాట శిబిరంపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈదాడిలో ఆరుగురు జూదరులు నుంచి సుమారు రూ. 10 వేలు నగదు స్వాధీనం చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పల్లా నాగకల్యాణి పేర్కొన్నారు. అలాగే ఆదివారం రాత్రి రోడ్డు పక్క గంజాయి తాగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ పల్లా నాగ కల్యాణి పేర్కొన్నారు. విచారణ చేసి పూర్తి వివరాలు తెలియజేస్తమన్నారు.

పాఠశాలల్లో కమిటీల సమావేశాలు



ముదినేపల్లి రూరల్: విద్యాశాఖ ఆదేశాల మేరకు మండలంలోని ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల తల్లులతో (పేరెంట్స్ కమిటీ) సోమవారం సమావేశాలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశాల్లో గత నాలుగేళ్లుగా విద్యారంగంలో ప్రభుత్వం తీసుకువచ్చిన పథకాలను కమిటీల సభ్యులకు తెలియజేశారు. ప్రధానంగా నాడు-నేడు, అమ్మ ఒడి, జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద, ఇంగ్లిష్ మీడియంలో బోధన, టాయిలెట్స్ మెయింట్‌నెన్స్ ఫండ్ ఏర్పాటు, ఆయాల నియామకం వంటి అంశాలు, అమలు చేస్తుండటంపై ఉపాధ్యాయులు పేరెంట్స్ కమిటీ సభ్యులకు తెలియజేశారు. జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహిస్తారని ఎంఈఓ కె.నరేష్‌కుమార్ తెలిపారు.

విద్యాభివృద్ధికి ప్రవాసాంధ్రుల కృషి ప్రశంసనీయం



పమిడిముక్కల: పెనుమత్స గ్రామంలో విద్యాభివృద్ధి కోసం అవసరమైన సదుపాయాల కల్పనలో ప్రవాసాంధ్రులు మొవ్వ పూర్ణచంద్రరావు, మొవ్వ రాములు కృషి ప్రశంసనీయమని ఎంఈఓ బి.శ్రీనివాసరావు కొనియాడారు. గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు దాతలు మొవ్వ పూర్ణచంద్రరావు, రాములు రూ.35 వేల విలువ గల నోటు పుస్తకాలు, ఇతర విద్యా సామగ్రిని సోమవారం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంఈఓ మాట్లాడుతూ గత ఇరవై ఏళ్లుగా దాతలు గ్రామంలోని పేద పిల్లలకు విద్యా సామగ్రి అందించటం, ప్రతిభావంతులకు స్కాలర్‌షిప్‌లు అందించడం, ట్యూషన్లు చెప్పించడం అభినందనీయమన్నారు. దాతలు ఇస్తున్న చేయూతను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంఈఓలను దాత మొవ్వ రాము ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 ఎస్.శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ దండమూడి అచ్చమాంబ, హెచ్ఎం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు

కైకలూరు: రాష్ట్రంలోని విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్)ను ఆయన ఇంటి వద్ద కలిసి సోమవారం కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాలలో ధూపదీప నైవేద్యం పథకం ద్వారా ప్రతి నెల రూ.5 వేలు అందించాలని నిర్ణయిస్తూ జీవో విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. విశ్వబ్రాహ్మణ సంఘ నియోజకవర్గ అధ్యక్షుడు తుపాకుల సోమాచారి ఆధ్వర్యంలో పలువురు సంఘ పెద్దలు డీఎన్నార్‌ను కలిసిన వారిలో ఉన్నారు.


ఎమ్మెల్యే డీఎన్నార్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు

ఉపాధి పనులతో ఎంతో మందికి మేలు


పంట బోదె పూడిక తీత పనులను పరిశీలిస్తున్న ఏపీవో పాలు రాజు

పామర్రు: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులతో గ్రామీణ ప్రాంతాలలో ఎంతో మందికి ఉపాధి లభిస్తోందని ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో పాలు రాజు అన్నారు. మండల పరిధిలో సోమవారం జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పామర్రు, జమీదగ్గుమిల్లి, రాపర్ల తదితర గ్రామాలలో పంట బోదె తవ్వకం పనులు చురుగ్గా జరుగుతున్నాయన్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలకు లోబడి నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మండలంలోని 25 గ్రామ పంచాయతీలలో 4,590 మంది ఉపాధి కూలీలు పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఫీల్డు అసిస్టెంట్‌లు, మేట్లు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ఉపాధి పనులతో గ్రామాల్లో అభివృద్ధి

మండవల్లి: ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని ఇన్‌చార్జి ఏపీఓ ఎస్.నవీన్ పేర్కొన్నారు. మండలంలోని గన్నవరం గ్రామంలో రూ.78 వేల అంచనా విలువతో సోమవారం పంటబోదె పనులను 54 మంది ఉపాధి కూలీలు నిర్వహించినట్లు తెలిపారు. నవీన్ మాట్లాడుతూ ఉపాధి పనుల ద్వారా గ్రామాలు అభివృద్ధి సాధిస్తున్నాయన్నారు. తాగునీరు, సాగునీటి సమస్యలు తీరుతున్నాయని పేర్కొన్నారు.

'ఉపాధి' కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మొవ్వ: ఉపాధి హామీ పథకంలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కూలీలు కోరారు. ఈ మేరకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు శీలం నారాయణరావు ఆధ్వర్యంలో మొవ్వ మండల ఉపాధి కూలీలు ఏపీఓ లక్ష్మీ రెడ్డికి వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు. 2022లో బకాయి పడ్డ వేతనాలను వెంటనే చెల్లించాలని, అర్హులైన వారికి కొత్త జాబ్ కార్డులు మంజూరు చేయాలని, మేట్లకు పారితోషకం రూ.5వేలు చేయాలని తదితర డిమాండ్‌లను ఏపీవోకి తెలియజేశారు. మండల నాయకులు టి. లాజర్, పి. వెంకటేశ్వరరావు, కొనకళ్ల రాంబాబు, ఈ. వనజ, నారగం రామతులసి, పి. నాగమల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

వైద్యశాలలు ఆధునిక దేవాలయాలు

జమీగొల్వేపల్లి(పామర్రు): వైద్య విధానంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నో వినూత్న పథకాలను ప్రవేశ పెట్టి అందిస్తోందని వీటిని ప్రజలకు సకాలంలో చేరవేసే విధంగా సిబ్బంది కృషి చేయాలని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అన్నారు. మండల పరిధి జమీగొల్వేపల్లిలో నిమ్మకూరు, కనుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి కమిటీ సభ్యుల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పీహెచ్‌సీల వైద్యులువారి వివరాలను కమిటీ చైర్మన్ ఎంపీపీకి వివరించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ వైద్య శాలలు ఆధునిక దేవాలయాలుగా ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ అనే వినూత్న కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి ఇంటికీ వెళ్లి వైద్య సేవలను అందిస్తున్నామన్నారు. అభివృద్ధి కమిటీ చైర్మన్ దాసరి అశోక్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై. రామకృష్ణ, పీహెచ్‌సీ వైద్యులు రాజేష్, వంశీ, వర ప్రసాద్, రవిరాజు, చరన్‌చంద్, యూడీసీ సాయి తదితరులు పాల్గొన్నారు.


జమీగొల్వేపల్లిలో సమావేశంలో వైద్యులతో మాట్లాడుతున్న ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్

జగనన్న సురక్ష పథకం వరంలాంటిది

గుడివాడరూరల్: జగనన్న సురక్ష పథకం వరంలాంటిదని ఎంపీపీ గద్దే పుష్పరాణి పేర్కొన్నారు. మండలంలోని వలివర్తిపాడు గ్రామంలో జగనన్న సురక్ష పథకంపై అధికారులు, సచివాలయ ఉద్యోగులతో ఎంపీపీ అధ్యక్షతన సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అన్ని రకాల సేవలను ఇంటి ముంగిటకే చేర్చే విధంగా జగనన్న సురక్ష పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు. ఈ పథకంలో భాగంగా 11రకాల సేవలు ప్రతి ఇంటికి చేరే విధంగా వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, అధికారులతో ఇంటింటికీ సర్వే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి సిబ్బంది వారికి అవసరమైన సేవలను తెలుసుకొని ఎటువంటి రుసుం లేకుండా ధ్రువీకరణ పత్రాలను మంజూరు చేస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ, సచివాలయాల కన్వీనర్ కారే జోసఫ్, ఈవోపీఆర్డీ దేవరపల్లి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ శాయిన నాగబాబు, మాజీ ఉప సర్పంచ్ కండవల్లి రవికుమార్, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చింతా శ్రీను పాల్గొన్నారు.

ఇంటికే సర్టిఫికెట్లు..

గుడ్లవల్లేరు: జగనన్న సురక్ష పథకంతో ప్రజల ముంగిళ్లకే వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను వలంటీర్లు చేరుస్తున్నారని ఎంపీడీఓ డి.శ్రీనివాస్ అన్నారు. సోమవారం అంగలూరులో వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ క్యాంప్‌లో ప్రజలకు 11రకాల ధ్రువీకరణపత్రాలను అందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అబ్దుల్ రెహ్మాన్ మస్తానా, ఈఓపీఆర్డీ వి.దిలీప్‌కుమార్, డీటీ బి.కనకదుర్గ, పీఏసీఎస్ అధ్యక్షుడు దుగ్గిరాల శేషుబాబు, సర్పంచి మేడేపల్లి రవికుమార్, ఉప సర్పంచి త్రిపురనేని సురేష్, సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.


జగనన్న సురక్షపై సమావేశం నిర్వహిస్తున్న ఎంపీపీ గద్దే పుష్పరాణి

ఆక్వా చెరువులకు అనుమతులు తప్పనిసరి

మత్స్యశాఖ ఏడీ చాన్‌బాషా

కై కలూరు (కలిదిండి): ఆక్వా చెరువులు తవ్వాలంటే కచ్చితంగా ప్రభుత్వ అనుమతులు పొంది ఉండాలని కై కలూరు మత్స్యశాఖ ఏడీ ఎస్కే చాన్‌బాషా చెప్పారు. కలిదిండి సచివాలయంలో సోమవారం మత్స్యశాఖ సిబ్బంది పనితీరును పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆక్వాజోన్ పరిధిలోని 75 శాతం మంది రైతులకు విద్యుత్ సబ్సిడీ రూ.5.50 కోట్లు అందుతోందన్నారు. మిగిలిన రైతులు సచివాలయంలో మత్స్యశాఖ సహాయకులకు చెరువు దస్తావేజులను అందించాలన్నారు. నియోజకవర్గంలో ఆక్వా దుకాణాలు కచ్చితంగా లైసెన్సులు పొంది ఉండాలన్నారు. లేనివారిపై అప్పడా చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి నెల మూడో వారం మత్స్యశాఖ సిబ్బంది బృందాలుగా తనిఖీలు చేస్తారన్నారు. ప్రధానంగా కై కలూరు ప్రాంతం నుంచి చేప పిల్లలు (ఫింగర్ లింగ్స్) సరఫరా చేసే వ్యాపారులు అప్సడా చట్టం ప్రకారం అన్ని అనుమతులు పొందాలన్నారు. ఆక్వా విద్యుత్ సబ్సిడీ పొందని అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకం వర్తించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుత నివేదికను స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్)కు అందించామన్నారు. కార్యక్రమంలో కలిదిండి మత్స్యశాఖ సహాయకులు రవికుమార్, పలువురు వీఎఫ్ఏలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఫిషరీష్ ఏడీ చాన్‌బాషా

రామలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు

పెనమలూరు: యనమలకుదురులోని పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 6.30 గంటలకు స్వామివారికి రుద్రాభిషేకం, 8 గంటలకు ఏకాదశ రుద్రాభిషేకం, 40 కిలోల మల్లెలతో విశేషంగా అలంకరించారు. అనంతరం స్వామివారిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.